

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఎమ్మెల్యే పల్లాకు బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

జనగామ, జూన్ 23 (నమస్తే తెలంగాణ)/బచ్చన్నపేట/స్టేషన్‌ఘన్‌పూర్/ చిల్పూరు : ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి దవాఖానలో చికిత్స పొందిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో బీఆర్ఎస్ జనగామ పట్టణ నాయకులు సోమవారం పరామర్శించారు. హైదరాబాద్‌లోని పల్లా నివాసానికి వారు వెళ్లి మాట్లాడారు. త్వరగా కోలుకుని ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో నాయకులు బండ యాదగిరిరెడ్డి, మామిడాల రాజు, ఉల్లెంగుల సందీప్, దామెర రాజు, చెన్నూరి నవీన్ ఉన్నారు. ఇదిలా ఉండగా బచ్చన్నపేట మండల నాయకులు ఎమ్మెల్యే పల్లాను పరామర్శించారు. ఈ మేరకు సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీశ్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు చల్లా శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కొప్పురపు శ్రీలతాశ్రీనివాస్ రెడ్డి, లయన్స్‌క్లబ్ బాధ్యులు ఈదులకంటి ప్రతాప్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తిర్మల్ రెడ్డి పరామర్శించారు. మరోవైపు చిల్పూరు మండలం మల్కాపూర్‌కు పల్లా యువ సేన అధ్యక్షుడు, బీఆర్ఎస్ యూత్ నాయకుడు కేశిరెడ్డి రాకేశ్‌రెడ్డి, నాయకులు సంపత్, సాయి చరణ్‌రెడ్డి, తోట రవణ్, ఉడుత అశోక్, మహేశ్ తదితరులు ఎమ్మెల్యే పల్లాను పరామర్శించారు.

వినియోగదారుల సమస్యల పరిష్కారమే ధ్యేయం

జనగామ, జూన్ 23(నమస్తే తెలంగాణ) : వినియోగదారుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ట్రాన్స్‌కో జనగామ సర్కిల్ ఎస్ఈ టీ వేణుమాధవ్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. విద్యుత్ ప్రజావాణిలో 107 ఫిర్యాదులు రాగా వీటిలో 100 పరిష్కరించామని ఆయన తెలిపారు. ప్రధానంగా విద్యుత్ బిల్లులు, మీటర్ల సమస్యలు, విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గులు, కేటగిరి మార్పు, పేరు మార్పు, ప్రమాదకరంగా స్తంభాల వంటి సమస్యలు ఉన్నాయని వివరించారు. సర్కిల్ ఆఫీసుతోపాటు డివిజన్, ఈఆర్వో, సబ్ డివిజన్, సెక్షన్ ఆఫీస్‌లలో ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. చలిదయం 10 నుంచి ఒంటి గంట వరకు, సర్కిల్ ఆఫీస్‌లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు వినియోగదారులు ఫిర్యాదులు ఇవ్వొచ్చని ఆయన సూచించారు.

జనగామలో నిర్వహించిన ఒలింపిక్ రన్‌లో అధికారులు, యువకులు

యువత క్రీడల్లో ప్రతిభ చూపాలి

జనగామ చౌరస్తా, జూన్ 23 : యువత క్రీడల్లో ప్రతిభ కనబర్చాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి రామారావునాయక్, యువజన, క్రీడల శాఖ అధికారి వెంకట్‌రెడ్డి కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని నెహ్రూపార్కు నుంచి కలెక్టరేట్ వరకు జిల్లా యువజన, క్రీడలశాఖ ఆధ్వర్యంలో ఒలింపిక్ రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు మాట్లాడుతూ క్రీడలతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని తెలిపారు. యువత చదువుతో పాటు ఆటల్లో కూడా రాణించాలని పేర్కొన్నారు. అర్బన్ సీఐ పీ దామోదర్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు మనోజ్ కుమార్, హనుమంతరావు, గోర్ సింగ్, రవి, అబ్బాస్, రంజిత్, సురేశ్, రాజు, గుణవర్ధన్ పాల్గొన్నారు.

గొల్ల, కురుమలకు జీవాలు పంపిణీ చేయాలి

జనగామ చౌరస్తా, జూన్ 23 : గొల్ల, కురుమలకు వెంటనే జీవాలను పంపిణీ చేయాలని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం (జీఎంపీఎస్)జిల్లా అధ్యక్షుడు మోటె దేవేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం గొర్రెల కొనుగోలు కోసం ప్రతి సొసైటీ సభ్యుడికి రూ.2 లక్షలు నగదు బదిలీ చేయాలని కోరారు. సొసైటీ ఎన్నికలు రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి జరపాలన్నారు. ప్రమాదవశాత్తు మృతి చెందిన గొర్రెలకు రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని కోరారు. అనంతరం పట్టణ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఉలిగిల్ల చంద్రయ్య, ఉపాధ్యక్షులుగా పతంగి రమేశ్, ద్యావెర భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా మోటె నరేందర్, సహాయ కార్యదర్శులుగా ప్రశాంత్, రమేశ్, కోశాధికారిగా కేమిడి ఉపేందర్, సభ్యులుగా నరేశ్, బాలకిషన్‌ను ఎన్నుకున్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో సామూహిక అక్షరాభ్యాసం

జఫర్‌గడ్, జూన్ 23 : మండలంలోని హిమ్మతనగర్ జీపీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు సోమవారం సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనిత మాట్లాడుతూ మూడేళ్లున్న చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు విజయలక్ష్మి, రాజమ్మ, సాయమ్మ, వినోద, ఎండీ జరీనాబేగం తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BUSINESS OFFER
★Need Monthly Returns? Get your Own International Capital Market Trading Account. Profit Sharing/Fixed Returns, Safe & Secure. 6301859174.
NT-325295

VEHICLES FOR SALE
★AP24TA 3762 - YAKAIAH TALLAPELLY -EICHER 11.10 FBT 2011. AUCTION DATE: 28-06.2025, VENUE: Shriram Automall India Ltd, Bollikunta, Warangal. Cont: Shriram Finance Limited, H.No. 6-2-7/35-B, 3rd Floor, Hyderabad Road, Jangaon. Cell - 9985217519.
NTW-15658

CHANGE OF NAME
★I, SADIQUA PARVEEN (Old Name) H.No. 14-3-23, Panjetan Street, Mandi Bazar Warangal Dist. T.G. I have changed My name from SADIQUA PARVEEN to SADEQUA PARVEEN (New Name) D/o MOHAMMED ABDUL QUADAR for all future purposes.
NTW-6718

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777561
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలి

'ప్రజావాణి'లో అధికారులకు కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా ఆదేశం

ప్రజావాణిలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, జూన్ 23 : ప్రజా సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్‌తో కలిసి ఆయన 'ప్రజావాణి' నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలమూలల నుంచి వచ్చిన 74 మంది పలు సమస్యలపై అర్జీలు సమర్పించారు. లింగాల ఘనపురం మండలం కుందారం గ్రామానికి చెందిన 150 మంది రైతులు 172 ఎకరాల వ్యవసాయ భూమిని 60 ఏళ్ల క్రితం కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఆ భూములకు సంబంధించిన సర్వే నంబర్లన్నింటిని బ్లాక్ లిస్ట్‌లో పెట్టడంతో ప్రభుత్వం నుంచి పెట్టుబడి సాయం కింద వచ్చే రైతుభరోసా నిధులు ప్రస్తుతం రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరారు. నర్మెట మండలం హన్మంతాపూర్‌కు చెందిన మేకా కొమురయ్యకు వారసత్వంగా వచ్చిన వ్యవసాయ భూమిని వేరొకరు అక్రమంగా పట్టా చేసుకొని పాస్‌పుస్తకాలు పొందారని తెలిపారు. వాటిని రద్దు చేసి తమకు న్యాయం చేయాలని కలెక్టర్ రిజ్వాన్ బాషాకు అర్జీ అందజేశారు. జిల్లాలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో బెస్ట్ అవైలబుల్ స్కీమ్ ద్వారా ఒకటి నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు రెండేళ్ల నుంచి ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో ఈ విద్యా సంవత్సరం సంబంధిత ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు పుస్తకాలు, కాపీలు, యూనిఫాం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ పలువురు విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. రఘునాథపల్లి మండలం అశ్వరావుపల్లికి చెందిన రంజిత్ అనే యువకుడికి తల్లిదండ్రులు మరణించడంతో ఉన్నత విద్య చదువుకోవడానికి ఇబ్బందిగా మారిందని, ప్రభుత్వ వసతి గృహంలో చదువుకోడానికి అవకాశం కల్పించడాలని కోరుతూ అర్జీ అందజేశారు. జిల్లాలోని రైతులకు నూతన వంగడాలపై అవగాహన కల్పించడానికి కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయాలని రైతు సంఘం నాయకులు చందునాయక్, మంతపురి యాదగిరి అర్జీ సమర్పించారు. అనంతరం కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో భూభారతి కింద స్వీకరించిన దరఖాస్తులను వంద శాతం పరిష్కరించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ మరింత పెరగాల్సిన అవసరం ఉందని సూచించారు. రైతుభరోసా నిధులు విడుదలైనందున జిల్లాలో నకిలీ విత్తనాల విక్రయాలు జరగకుండా తనిఖీ నిర్వహించాలని తెలిపారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, డీఆర్డీవో వసంత, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఏవో రామారావు నాయక్, డీపీవో స్వరూప, బీసీ అభివృద్ధి అధికారి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు చేయూత అభినందనీయం

జిల్లా విద్యాశాఖాధికారి భోజన్న

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖాధికారి భోజన్న

బచ్చన్నపేట, జూన్ 23 : ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం కల్నల్ నరేందర్ రెడ్డి అందిస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా విద్యాశాఖాధికారి భోజన్న అన్నారు. సోమవారం మండలంలోని ఇటికాలపల్లిలో నిర్వహించిన ప్రతిభా పురస్కారాల ప్రదానంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇటీవల టెన్త్ ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు హర్షవర్ధన్, సప్రియకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున నగదు అందించారు. భోజన్న మాట్లాడుతూ ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దుతున్నామని అన్నారు. ఇందులో భాగంగానే కల్నల్ నరేందర్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు చేయూతనిస్తున్నారని తెలిపారు. దాతల సహకారం ఉన్నప్పుడే పాఠశాలలు మరింత ముందుకు సాగుతాయన్నారు. ప్రతి విద్యార్థి పట్టుదలతో చదవాలన్నారు. కల్నల్ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిభా పురస్కారాల కార్యక్రమాన్ని ప్రతి ఏడాది కొనసాగిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థుల సంక్షేమమే తన ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వెంకట్‌రెడ్డి, ట్రస్టు ఇన్‌చార్జి గొట్టె కనకయ్య, ప్రధానోపాధ్యాయులు విజయ, బాలకిషన్‌రావు, సుధాకర్, ఇంద్రసేనారెడ్డి, మధుకర్‌రెడ్డి, సబ్జెక్టు నిపుణులు విష్ణు, లక్ష్మీపావని, యాదగిరి పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాన్ని వెంటనే ఆపాలని వినతి

బచ్చన్నపేట, జూన్ 23 : మండల కేంద్రంలోని దళిత కాలనీ స్థలంలో అక్రమంగా నిర్మిస్తున్న ఇంటి నిర్మాణాన్ని వెంటనే ఆపాలని స్థానికులు జిల్లా పంచాయతీ అధికారి నాగపురి స్వరూపారాణిని కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలో డీపీవోను కలిసి ఫిర్యాదు చేశారు. గ్రామ పంచాయతీ పర్మిషన్ లేకుండానే దళితులకు చెందిన స్థలంలో మాజీ సర్పంచ్ ఇంటి నిర్మాణం చేపట్టాడని ఆరోపించారు. గందమల్ల వంశానికి చెందిన అందరి ఆస్తిని ఇస్తారి పేర రిజిస్ట్రేషన్ చేశామని, తీరా అందరికీ చెందాల్సిన ఆస్తిని ఇప్పుడు ఒక్కడే అనుభవిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. దీనిపై విచారణ జరపాలని వారు జిల్లా పంచాయతీ అధికారిని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పూర్ణచందర్, కిష్టయ్య, మల్లేశం, నరేందర్, రాజు, ఆండాలు, యాదమ్మ, లక్ష్మి, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు రైతులతో సీఎం రేవంత్ ముఖాముఖి

జనగామ చౌరస్తా, జూన్ 23 : సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం సాయంత్రం 4 గంటలకు హైదరాబాద్ నుంచి రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. వానకాలం సీజన్ 2025కు సంబంధించి రైతు భరోసా నిధులను ప్రభుత్వం రైతుల ఖాతాలో జమ చేసిన నేపథ్యంలో జిల్లాలోని అన్ని రైతువేదికల నుంచి సీఎం ముఖాముఖీ కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం చేపడుతున్న అభివృద్ధి పనులను వివరిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులను నోడల్ ఆఫీసర్లుగా నియమించినట్లు తెలిపారు. రైతు వేదికల వద్దకు రైతులు చేరుకునేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా అధికారులను కోరారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆందోళన

కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న పెన్షనర్లు

జనగామ చౌరస్తా, జూన్ 23 : ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పెన్షనర్స్ ఫెడరేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2004లో పాత పెన్షన్ పథకం స్థానంలో కొత్త పెన్షన్ పద్ధతిని ప్రవేశపెట్టిందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పెన్షనర్లకు అన్యాయం చేసేలా 2025 మార్చి చివరి వారంలో మరో చట్టం తీసుకొచ్చిందని పేర్కొన్నారు. కొత్త చట్టం ప్రకారం 1 జనవరి 2026కు ముందు రిటైర్డ్ అయిన పెన్షనర్లు, అనంతరం రిటైర్డ్ అయ్యే పెన్షనర్లు అని రెండు వర్గాలుగా కేంద్ర ప్రభుత్వం విభజించిందని తెలిపారు. అనంతరం కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఎన్ మహేందర్‌రెడ్డి, యూనిట్ అధ్యక్షుడు మహబూబ్‌రెడ్డి, కార్యదర్శి జగదీశ్వరాచారి, తమ్మిశెట్టి మల్లికార్జున్, శోభ, హేమలత, విమలాదేవి, యాదవరెడ్డి, బాలయ్య, భిక్షపతి, రామన్న, రియాజ్, విజయ్‌కుమార్, అష్జల్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

ఝాన్సీరెడ్డి కక్ష సాధింపు చర్యలను ఎండగట్టాలి

పృథ్వీరెడ్డితో కలిసి మాట్లాడుతున్న లేగ రాంమోహన్‌రెడ్డి

దేవరుప్పుల, జూన్ 23: ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమ నాయకుడు ఇప్ప పృథ్వీరెడ్డిపై టీ-పీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం సరికాదని బీజేపీ రాష్ట్ర నాయకుడు లేగ రాంమోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని సింగరాజుపల్లిలో ఇప్ప పృథ్వీరెడ్డి ఇంటికి సోమవారం ఆయన వెళ్లి మాట్లాడారు. పాలకుర్తి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న లోపాలను, నాయకుల వైఖరిని పృథ్వీరెడ్డి ఎత్తిచూపితే ఝాన్సీరెడ్డి కక్షసాధింపు చర్యలకు పాల్పడడం అవివేకమన్నారు. అనుమతులు లేవనే నెపంతో పృథ్వీరెడ్డి ఇల్లు కూలగట్టాలని ఆమె అధికారులను పురమాయించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన ఝాన్సీరెడ్డి కోడలు, యశస్వినీరెడ్డి గెలుపునకు కృషి చేసిన పృథ్వీరెడ్డిపై కక్ష పెంచుకోవడం ఆమె నైజాన్ని చాటుతుందన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని గ్రహించాలని, పృథ్వీరెడ్డికి ఎలాంటి నష్టం జరిగినా ఈ ప్రాంత ప్రజలు రాజకీయాలకతీతంగా నిలబడతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బస్వ భాస్కర్, సృజన్‌కుమార్ పాల్గొన్నారు.

సివిల్ సర్వీస్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ చౌరస్తా, జూన్ 23 : హైదరాబాద్‌లో టీజీఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా యూపీఎస్సీ సివిల్ సర్వీస్ (ప్రిలిమ్స్, మెయిన్స్)లో 10 నెలల ఉచిత శిక్షణ పొందడానికి జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులైన నిరుద్యోగ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి విక్రమ్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ నెల 18 నుంచి జూలై 7వ తేదిలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ ఐడీ tsstudycircle.co.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సందేహాలుంటే సంబంధిత కార్యాలయానికి అభ్యర్థులు హాజరై వివరాలు తెలుసుకోవాలన్నారు.

వాలీబాల్ టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలి

జనగామ చౌరస్తా, జూన్ 23 : జిల్లా కేంద్రంలో మంగళవారం నుంచి ప్రారంభమయ్యే వాలీబాల్ టోర్నమెంట్‌ను క్రీడాకారులు విజయవంతం చేయాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్‌లో సోషల్ వాయిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్ ప్రచార వాల్ పోస్టర్‌ను అదనపు కలెక్టర్లు పింకేశ్ కుమార్, రోహిత్ సింగ్‌తో కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు మంగళంపల్లి రాజు, సభ్యులు రాహుల్, కౌశిక్, సుభాశ్, కార్తీక్, చిన్న, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

గతంలో బేస్‌మెంట్ నిర్మిస్తే ఇందిరమ్మ పథకం వర్తించదు

ఇందిరమ్మ ఇల్లును పరిశీలిస్తున్న చంద్రశేఖర్

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 23 : గతంలో బేస్‌మెంట్ నుంచి ఏ స్థాయిలో ఇల్లు నిర్మించుకున్నా ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తించదని హౌసింగ్ డీఈ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని స్టేషన్‌ఘన్‌పూర్, శివునిపల్లి, చాగల్లుకు చెందిన పలువురు లబ్ధిదారులు, హౌసింగ్ ఏఈ అఖిలతో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. పైలెట్ ప్రాజెక్టు గ్రామమైన తానేదార్‌పల్లికి లబ్ధిదారులను తీసుకెళ్లి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై అవగాహన కల్పించారు. మున్సిపల్ సిబ్బంది రాజు, అనిల్, సందీప్‌కు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ఫొటోలు, ఆన్‌లైన్లో నమోదుపై వివరించారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు నాలుగు దఫాలుగా బిల్లులు చెల్లిస్తామన్నారు. పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ పాల్గొన్నారు.

చోరీ కేసులో ఐదుగురు నిందితుల అరెస్ట్

జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్ వెల్లడి

నిందితుల అరెస్ట్ చూపుతున్న రాజమహేంద్ర నాయక్

జనగామ చౌరస్తా, జూన్ 23 : జనగామ మండలం తూకం బాయి (వెంకిర్యాల) గ్రామంలో ఇటీవల ఓ ఇంటి తాళం పగులగొట్టి బీరువాలో ఉన్న 12.5 తులాల బంగారు ఆభరణాలను చోరీ చేసిన ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ తెలిపారు. దీంతో పాటు రెండు బైక్‌లు, ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. దీనికి సంబంధించిన వివరాలను సోమవారం జనగామ అర్బన్ పీఎస్‌లో ఏఎస్పీ పండేరి చేతన్ నితిన్, సీఐ దామోదర్‌రెడ్డితో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. డీసీపీ మాట్లాడుతూ జనగామ మండలం తూకం బాయికి చెందిన రైతు వాకిటి రామకృష్ణారెడ్డి ఈ నెల 19వ తేదీన తన ఇంటికి తాళం వేసి ఊరెళ్లాడు. ఈ క్రమంలో జిల్లా కేంద్రానికి చెందిన పాత నేరస్తుడు సామాను శివతో పాటు అతడి స్నేహితులు ప్యారాల సంపత్, ఒగ్గు మహేశ్, మాదాసు శివ, కోమటి రాజశేఖర్ కలిసి రామకృష్ణారెడ్డి ఇంట్లోకి ఈ నెల 19వ తేదీన అక్రమంగా ప్రవేశించి, తాళం పగులగొట్టి బీరువాలోని 12.5 తులాల బంగారు ఆభరణాలను చోరీ చేశారని డీసీపీ తెలిపారు. వీటిని మణప్పురం గోల్డ్ లోన్‌లో తాకట్టుపెట్టి రూ.2.5 లక్షలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఇందులో రూ.1.5 లక్షలతో రెండు బైక్‌లు, సెకండ్ హ్యాండ్‌లో ఆటోను కొనుగోలు చేసి జల్సాలు చేస్తున్నట్లు తెలిపారు. బాధితుడు రామకృష్ణారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుల కోసం గాలించారు. ఈ నేపథ్యంలో సోమవారం యశ్వంతాపూర్ గ్రామం వద్ద తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న ఎస్సై సీహెచ్ చెన్నకేశవులుకు రెండు బైక్‌లపై అనుమానాస్పదంగా వస్తున్న ఐదుగురు నిందితులు కనిపించడంతో వారిని పట్టుకొని విచారించగా నేరం అంగీకరించినట్లు పేర్కొన్నారు. నిందితుల నుంచి ఆభరణాలతోపాటు రూ.లక్ష నగదు, రెండు బైక్‌లు, ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రెండు రోజుల వ్యవధిలో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసిన అర్బన్ సీఐ దామోదర్‌రెడ్డి, ఎస్సై చెన్నకేశవులు, కానిస్టేబుల్స్ జితేందర్, కరుణాకర్, సాగర్, మహేందర్, సల్మాన్ (ఏఎఓ)ను వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్‌తో పాటు డీసీపీ రాజమహేంద్రనాయక్ అభినందించారు.



నీర్మాలలో లక్ష్మమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

మృతుల కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ

దేవరుప్పుల/కొడకండ్ల, జూన్ 23 : విదేశీ పర్యటన నుంచి వచ్చిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. దేవరుప్పుల, ధర్మాపురం, లకావత్ తండా,పెదతండా, కోలుకొండ, రాంభోజీగూడెం, సీతారాంపురం, ధరావత్ తండా, పెదమడూరు, చిన మడూరు, సింగరాజుపల్లి, నీర్మాలలో పర్యటించిన ఎర్రబెల్లి మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఎర్రబెల్లి మాట్లాడుతూ తాను విదేశీ పర్యటనలో ఉండడంతో రాలేకపోయాయని తెలిపారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకోవడంతోపాటు మృతుల కుటుంబాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లా సుందరరాం రెడ్డి, తీగల దయాకర్, బస్వ మల్లేశ్, చింత రవి, ఏల సుందర్, కారుపోతుల భిక్షపతి, యాదగిరి, హనుమంతు, కృష్ణమూర్తి, జలేందర్‌రెడ్డి, మల్లారెడ్డి, జోగు సోమనర్సయ్య, గండిపల్లి యాకయ్య, పాము మోహన్, బోనగిరి యాకస్వామి, ఇంద్రస్వామి, పరుశరాములు, తోటకూరి కిష్టయ్య, చిలుపురం సోమయ్య, గొడిశాల మల్లేశ్, లొడంగి వెంకన్న, తోటకూరి దశరథ, ఉపేందర్, ఖాసీం, కోతి ప్రవీణ్, మల్లేశ్ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా కొడకండ్ల మండలం మొండ్రాయికి చెందిన బీఆర్ఎస్ నాయకుడ